www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 06 | శుక్రవారం | 02 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## బీఆర్ఎస్ కార్యకర్త కుమారుడి వివాహానికి హాజరైన కేసీఆర్ దంపతులు



3

# పాకిస్థానీ పౌరులకు తాత్కాలిక ఊరట



□ కేంద్రం కీలక ఆదేశం..

**వందలాది పాకిస్థానీ పౌరులకు తాత్కాలిక ఊరట**

తొలిఅడుగు, న్యూఢిల్లీ : పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థానీయులంతా స్వదేశానికి వెళ్లిపోవాలంటూ కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 30వ తేదీ లోపు వారంతా భారత్ విడిచి వెళ్లాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలపై భారత్ కాస్తా వెనక్కి తగ్గింది. ఆ క్రమంలో పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లాలంటూ జారీ చేసిన ఆదేశాలను కేంద్రం గురువారం సవరించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు.. వాఘా అట్టారీ సరిహద్దు నుంచి పాకిస్థానీలు.. స్వదేశానికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులోభాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. సరిహద్దులోని అట్టారీ, వాఘా సరిహద్దును సైతం మూసి వేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు ఏప్రిల్ 30వ తేదీ తుది గడువుగా నిర్ణయించింది.ఇక న్యూఢల్లీలోని పాక్ రాయబారిని సైతం భారత్ వీడి వెళ్లాలని స్పష్టం చేసింది. అందుకు వారం రోజులు గడువు

2

పహల్గాంలోని ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకొంది. భారత్‌లోని పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు గడువు విధించింది. కానీ దీనిపై భారత్ కాస్తా గడువు పొడిగించారు.

భద్రతా బలగాల స్థైర్యం

## దెబ్బతీయొద్దు



పహల్గామ్ ఉగ్రదాడిపై పిల్..

**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా అత్యున్నత

2




రాత పరీక్షలేకుండా

## కొలువుకొట్టే ఛాన్స్

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో పని చేసే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారా..? అయితే మీకో శుభవార్త.. తాజాగా ఇస్రో సైంటిస్ట్, ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి కలిగిన

2

హాఫీజ్ సయీద్‌కు రక్షణగా

## పాక్ ఆర్మీ!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్ర దాడి వెనుక ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ కు పాకిస్తాన్ దాదాపు నాలుగు రెట్లు భద్రతను పెంచింది. లాహెూర్‌లోని సయీద్ నివాసం చుట్టూ ఇప్పుడు విస్తృతమైన నిఘా

2

అరేబియా సముద్రంలో

## భారత నేవీ విన్యాసాలు




తొలిఅడుగు, డెస్క్ : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గా మ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి నేపథ్య ంలో పెరిగిన ఉద్రిక్తతల మధ్య, భారత

2

ఆ లేఖకు కట్టుబడే

## ఈ నిర్ణయం తీసుకున్నాం



తొలిఅడుగు, హైదరాబాద్ : కేంద్ర మాజీ మంత్రి సుస్మా స్వరాజ్ ఇచ్చిన లేఖకు కట్టుబడి కులగణనపై తాము నిర్ణయం తీసుకున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకాని కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలకు భయపడి తాము ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు. గతంలో జనగణన చేసేటప్పుడు కులగణన చేస్తామని హెూం మంత్రి అమిత్ షా చెప్పారని ఆయన గుర్తు చేశారు. దేశానికి, సమాజానికి మేలు చేసే నిర్ణయాలను తీసుకునే దమ్ము తమకు ఉందని చెప్పారు. అంతకానీ ఎవరికో భయపడి నిర్ణయాలు తీసుకునే స్టేజ్‌లో తాము లేమన్నారు. గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి

2

## మమ్మల్ని ఆదర్శంగా తీసుకోండి

**కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలి**



తొలిఅడుగు, హైదరాబాద్ : దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన) చేస్తామంటూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కులగణన నిర్ణయం విషయంలో రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని.. రాహుల్ పాదయాత్రలో కుల గణనపై చర్చ చేశారన్నారు. కుల గణన చేయాల్సిందేనని రాహుల్ తేల్చి చెప్పారని తెలిపారు. కేంద్రం

2

## ఏప్రిల్ నెలలో ఏసీబీ దూకుడు




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. అవినీతి, అక్రమాస్తుల కేసుల నమోదులో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఏప్రిల్ నెలలో అంటే కేవలం 30 రోజుల్లో మొత్తం 21 కేసుల నమోదు అయ్యాయి. 13 ఏసీబీ ట్రాప్ కేసులు, 2 అక్రమాస్తుల కేసులు, 2 క్రిమినల్ కేసులు, 2 తనిఖీ కేసులు, 2 సాధారణ కేసులు ఫైల్ చేసింది. మొత్తంగా 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు అరెస్ట్, రిమాండ్ చేయబడ్డారు. ఇక సుమారు 5లక్షల రూపాయల సొమ్మును సీజ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. అలాగే ఒక అధికారి ఇంట్లో సోదాలు చేసి 3.51 కోట్ల రూపాయల అక్రమాస్తులను గుర్తించినట్లు వెల్లడించారు. ఇటు మాజీ హరిరామ్ అక్రమాస్తులు మార్కెట్ వాల్యూ ప్రకారం 13.50 లక్షల ఆస్తులు గుర్తించాలని తెలిపారు. అలాగే మరికొన్ని కేసులను విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064కు కాల్ చేయాలని ఏసీబీ అధికారులు మరోసారి విజ్ఞప్తి చేశారు. నెలలు మారినా అవినీతిపై తమ పోరాటం ఆగదన్నారు. మొత్తంగా అక్రమార్కుల గుండెల్లో

2




తెలుగులో పరీక్ష రాసిన

## వారి వివరాలు ఇవ్వండి

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల గ్రూప్ 1 ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు టీజీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది మొదల్లు పరీక్షలు, ఫలితాలు, మూల్యాంకనం, ర్యాంకులు.. ఇలా ప్రతిదీ వివాదాస్పదంగా మారాయి. టీజీపీఎస్సీ ఫైనల్ ఫలితాల్లో తెలుగు మీడియంకి చెందిన అభ్యర్థులు ఒక్కరూ ఎంపిక అవకపోవడం ఈ వివాదాలకు ఊతమిచ్చినట్లైంది. దీంతో పలువురు అభ్యర్థులు ఈ వ్యవహారంపై

2

# భద్రతా బలగాల స్థైర్యం దెబ్బతీయొద్దు



మొదటిపేజీ తరువాయి

న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది చాలా క్లిష్టమైన సమయమని, ఇలాంటి సున్నితమైన విషయాల్లో పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం పిటిషనర్‌పై కొంత అసహనం వ్యక్తం చేసింది. "దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు పౌరులందరూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కలిసి రావాలి. ఇలాంటి వ్యాజ్యాలు వేసే ముందు వాటి సున్నితత్వాన్ని అర్థం చేసుకోవాలి. మీ చర్యల ద్వారా భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా? దేశం పట్ల మీకు కూడా బాధ్యత ఉందని గుర్తుంచుకోండి" అని ధర్మాసనం హితవు పలికింది. ఉగ్రవాద దాడుల వంటి అంశాలను న్యాయ సమీక్ష పరిధిలోకి తీసుకురావడానికి ప్రయత్నించవద్దని స్పష్టం చేసింది. "ఉగ్రవాద దాడుల ఘటనల విచారణ విషయంలో న్యాయమూర్తులు నిపుణులు కారు. దర్యాప్తు సంస్థలు వాటి పని అవి చేసుకుంటాయి" అని ధర్మాసనం పేర్కొంది. అయితే, తాను ఇతర రాష్ట్రాల్లోని కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే ఈ వ్యాజ్యం దాఖలు చేశానని పిటిషనర్ కోర్టుకు వివరించే ప్రయత్నం చేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశమైతే సంబంధిత హైకోర్టులను ఆశ్రయించవచ్చని సూచించింది. సుప్రీంకోర్టు చేసిన సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.

# అరేబియా సముద్రంలో భారత నేవీ విన్యాసాలు

మొదటిపేజీ తరువాయి

నౌకాదళం అరేబియా సముద్రంలో తన సైనిక కార్యకలాపాలను గణనీయంగా ముమ్మరం చేసింది. అరేబియా సముద్రంలో నేవీ యుద్ధనౌకలు సమగ్ర విన్యాసాలు నిర్వహిస్తూ, అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా అరేబియా సముద్రంలో భారత నేవీ యుద్ధనౌకలను హై అలర్ట్ లో ఉంచారు. ఈ ప్రాంతంలో ముప్పులను నిరోధించడానికి, యుద్ధ సంసిద్ధతను ప్రదర్శించడానికి ఇటీవలే పలు యాంటీ-షిప్, యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ ఫైరింగ్ విన్యాసాలను విజయవంతంగా పూర్తి చేసినట్లు రక్షణ వర్గాలు తెలిపాయి. "యుద్ధనౌకలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పోరాట సంసిద్ధతను చాటేందుకు, ఈ ప్రాంతంలోని సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా ఇటీవల పలుమార్లు నౌకా విధ్వంసక, విమాన



విధ్వంసక అస్త్రాలను ప్రయోగించాయి" అని పేర్కొన్నాయి. అంతేకాకుండా, గుజరాత్ తీరం వెంబడి అంతర్జాతీయ సముద్ర సరిహద్దుకు సమీపంలోని కీలక ప్రాంతాలలో భారత తీర రక్షక దళం (ఇండియన్ కోస్ట్ గార్డ్) కూడా తన నౌకలను మోహరించింది. నిఘాను మరింత పటిష్టం చేసేందుకు కోస్ట్ గార్డ్, నౌకాదళంతో కలిసి సమన్వయంతో పనిచేస్తోందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇటీవల, ఆదివారం నాడు భారత నౌకాదళ యుద్ధనౌకలు బహుళ యాంటీ-షిప్ మిస్సైల్ ఫైరింగ్‌లను విజయవంతంగా నిర్వహించినట్లు నేవీ స్వయంగా ప్రకటించింది. "సుదూర లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించే సామర్థ్యాన్ని, నౌకల సంసిద్ధతను పునరుద్ఘాటించేందుకు భారత నౌకాదళ నౌకలు బహుళ యాంటీ-షిప్ ఫైరింగ్‌లను విజయవంతంగా చేపట్టాయి. దేశ సముద్ర ప్రయోజనాలను ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎలాగైనా కాపాడేందుకు భారత నౌకాదళం యుద్ధానికి సిద్ధంగా, విశ్వసనీయంగా, భవిష్యత్తుకు తగ్గట్టుగా ఉంది" అని నౌకాదళం తన సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంది.

# పాకిస్థానీ పౌరులకు తాత్కాలిక ఊరట

మొదటిపేజీ తరువాయి

విధించింది. దీంతో చాలా వరకు భారత్‌లోని పాకిస్థానీలు దేశం వీడి స్వదేశానికి పయన మయ్యారు. అలాగే వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీల ఆచూకీ కనుగొని వారి వివరాలను సైతం కేంద్రానికి ఇవ్వాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశంలోని సీఎంలకు ఫోన్ చేసి మరి స్పష్టం చేశారు.దీంతో ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టింది. అందులోభాగంగా వేలాది మంది బంగ్లాదేశీయులు, వందలాది మంది పాకిస్థానీలు భారత్‌లో నివసిస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించి.. వారి వారి దేశాలకు పంపేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అలాంటి వేళ.. కేంద్రం పై విధంగా స్పందించింది. ఇక భారత్ తీసుకున్న కీలక నిర్ణయాలపై పాక్ స్పందించింది. పాక్ సైతం అలాంటి నిర్ణయాలే భారత్‌కు వ్యతిరేకంగా తీసుకొంది. సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేసింది.



# రాత పరీక్షలేకుండా కొలువుకొట్టే ఛాన్స్

మొదటిపేజీ తరువాయి

వారు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైనవారిని హైదరాబాద్, బెంగళూరు, తిరువనంతపురం, మహేంద్రగిరి, అహ్మదాబాద్, హసన్, వలియమల, శ్రీహరికోట కేంద్రాల్లో నియమించే అవకాశం ఉంటుంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 63 సైంటిస్ట్/ ఇంజినీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం పోస్టుల్లో ఎలక్ట్రానిక్స్ విభాగంలో 22 పోస్టులు, మెకానికల్ విభాగంలో 33 పోస్టులు, కంప్యూటర్ సైన్స్ విభాగంలో 8 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్‌లో బీఈ లేదా బీటెక్ డిగ్రీలో కనీసం 65 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే 2024 లేదా 2025 గేట్ స్కోరు కూడా ఉండాలి. అభ్యర్థుల వయసు 28 ఏళ్లు మించకుండా ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు చెందినవారికి వయసులో సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో మే 149, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.250 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది. 2024/2025 గేట్ స్కోరు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. విద్యార్హతల ఆధారంగా 1:7 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి నెలకు రూ.56,100 జీతంతోపాటు డీఏ, హెచ్‌ఆర్‌ఏ, టీఏ, న్యూ పెన్షన్ స్కీమ్/ యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్, వ్యక్తిగత, కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు, ఎల్‌టీఏ, గ్రూప్ ఇన్సూరెన్స్, హౌస్‌బిల్డింగ్ అడ్వాన్స్ వంటి ఇతర సదుపాయాలు కల్పిస్తారు.

# ఆ లేఖకు కట్టుబడే ఈ నిర్ణయం తీసుకున్నాం

మొదటిపేజీ తరువాయి

జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. బుధవారం జరిగిన క్యాబినెట్ భేటీలో జనగణనలో కులగణన చేపట్టాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇది సానుకూలమైన మార్పుకు నాందిగా ఆయన అభివర్ణించారు. చరిత్రపుటల్లో నిలిచిపోయే నిర్ణయాన్ని ప్రధాని మోదీ తీసున్నారని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై విపక్షాలు రాజకీయ నాటకాలకు తెర లేపాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను బీసీల్లో చేర్చే కుట్ర చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకస్తూ పోటీ చేసింది గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ సమస్యకు బీజేపీ పరిష్కారం తీసుకొచ్చిందని వివరించారు. బీసీ సామజిక వర్గాల నేత అయినా మోదీని ప్రధానిని చేసిందన్నారు. ఇంగితాజ్ఞానం లేకుండా కాంగ్రెస్ పార్టీ ప్రధాని కులం పేరుతో దుషించిందని మండిపడ్డారు. బీసీల పట్ల మొసలి కన్నీరు కార్చడం తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిందేమి లేదన్నారు. బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్‌లో భాగంగా 10 రిజర్వేషన్లు దక్కని వారికీ కూడా రిజర్వేషన్లు కల్పించామని వివరించారు. 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు, ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ రద్దు వంటి ఎన్నో నిర్ణయాలు తీసుకోచ్చామని గుర్తు చేశారు.

# మమ్మల్ని ఆదర్శంగా తీసుకోండి

మొదటిపేజీ తరువాయి

నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. తూతూ మంత్రంగా కుల గణన చేస్తే దానితో ఎలాంటి ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. కుల గణన దేశాన్ని జిరాక్స్ తీసినట్టు అవుతుందన్నారు. జిరాక్స్ తీస్తే రోగం ఏంటి? ఏ మందు వేయాలి అని తెలుస్తుందని తెలిపారు.

# హాఫీజ్ సయీద్‌కు రక్షణగా పాక్ ఆర్మీ!

మొదటిపేజీ తరువాయి

ఉంచారు. పాకిస్థాన్ ఆర్మీ నుంచి ప్రత్యేక సిబ్బందిని సయీద్ భద్రత కోసం మోహరించారు. లాహోర్‌లో రద్దీగా ఉండే మొహల్లా జోహార్ టౌన్‌లో ఉన్న హాఫీజ్ సయీద్ ఇంటి చుట్టూ ప్రస్తుతం పాక్ సైనికులు కాపలాగా ఉన్నారు. పాకిస్తాన్ సైన్యం, ఐఎస్ఐ, లష్కరే కార్యకర్తలు సంయుక్తంగా అతని రక్షణను పర్యవేక్షిస్తున్నారని, ఆ ప్రాంగణాన్ని పర్యవేక్షించడానికి డ్రోన్ నిఘాను ఏర్పాటు చేసినట్లు, 4 కిలోమీటర్ల వరకు రోడ్లపై హై-రిజల్యూషన్ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అలాగే ఆయన ఇంటి దగ్గర సామాన్య ప్రజలకు అనుమతి లేదు, ఆ ప్రాంతంలో డ్రోన్‌లను కూడా నిషేధించారు. లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (%ు=ఖీ%) పహల్గామ్‌లో దాడికి పాల్పడిన కొద్దిసేపటికే భద్రతా ప్రోటోకాల్‌ను అమలులోకి తెచ్చినట్లు సమాచారం. ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇప్పటికే భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో సయీద్‌కు భద్రతను మరింత పెంచారు. ఐక్యరాజ్యసమితి, అమెరికా సంయుక్త రాష్ట్రాలు అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించినప్పటికీ సయీద్ పాకిస్తాన్‌లో స్వేచ్ఛగా నివసిస్తున్నాడు. అతని నివాసం రహస్యంగా కాకుండా లాహోర్ నడిబొడ్డున ఉంది. అతని ఇంట్లో ఒక పెద్ద మసీదు, అతని కార్యాచరణ స్థావరంగా పనిచేస్తున్న మదర్సా, కొత్తగా నిర్మించిన ప్రైవేట్ పార్క్ ఉన్నాయి.

# ఏప్రిల్ నెలలో ఏసీబీ దూకుడు

రైళ్లు పరిగెత్తించేలా తన దూకుడు ఏప్రిల్ నెలకు మాత్రమే పరిమితం కాదంటున్నారు అధికారులు. ప్రజలు కూడా తమకు సహకరించాలని ఒక్కరూపాయి లంచం అడిగినా వెంటనే తెలియజేయాలని కోరుతున్నారు.

# తెలుగులో పరీక్ష రాసిన వారి వివరాలు ఇవ్వండి

హైకోర్టు ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం బుధవారం (ఏప్రిల్ 30) విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ.. వరుస హాల్‌టికెట్ల వారికి ఒకే విధమైన మార్కులు వచ్చాయని, నిర్దేశించిన సమయానికి ప్రొవిజనల్ మార్కుల జాబితా ఇవ్వలేదని కోర్టుకు తెలిపారు. పైగా కొన్ని పరీక్ష కేంద్రాల్లోని వారే అధికంగా ఎంపికైనట్లు వెల్లడించారు.

ఆ తర్వాత 20 రోజులకి తుది మార్కులు టీజీపీఎస్సీ వెల్లడించిందనీ.. ఆ 20 రోజుల్లో అవకతవకలు జరిగాయనే అనుమానంగా ఉందని అన్నారు. పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం మూల్యాంకన ప్రక్రియ గురించి టీజీపీఎస్సీని ప్రశ్నించింది. తెలుగులో రాసిన అభ్యర్థులకు ఎలా మార్కులు వేశారని ప్రశ్నించింది. దీనితోపాటు తెలుగులో రాస్తే తక్కువ మార్కులేశారని ఆరోపణలు వస్తున్నాయి

# భావితరాల కోసం చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

## - వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య..



తొలిఅడుగు, ప్రతినిధి: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కసున తండా గ్రామపంచాయతీ పరిధిలోని దుర్గామాత దేవాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కాటన్ కనెక్టు ఎన్జీవో తెలంగాణ మేనేజర్ చింతయ్య వారిచే జామ పండ్ల మొక్క నాటడం జరిగింది.

# మే డే వేడుకలు



తొలిఅడుగు, గజ్వేల్, మే 01 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి యందు "అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని

"మే- డే వేడుకలను" అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి పాశికంటి నర్సింలు (సీనియర్ ఫార్మసిస్ట్ ఆఫీసర్), గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా %గా×గాఖీ% నాయకుడు గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి కానుగుల రమణాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికుల నిర్దేశించి మాట్లాడుతూ శ్రమజీవుల కష్టానికి గుర్తింపు అని కార్మిక పోరాటానికి మేలుకొలుపు ప్రతి ఒక్క కార్మికుడు సంఘటితంగా హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి మన యొక్క హక్కుల కొరకు మనమే పోరాడాలని మనమందరం కలిసికట్టుగా ఉండాలని, ప్రభుత్వం తరపున కార్మిక గుర్తింపు కార్డు ప్రతి ఒక్కరు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ద్వారా బ్యాంకులో ఇన్సూరెన్స్ కొరకు సంవత్సరానికి 12 రూపాయలు లేదా321 రూపాయలతో ఐదు లక్షల బీమా తీసుకోవాలని సూచించడం జరిగింది. "సమన పనికి, సమాన వేతనం" ఇవ్వాలని పారిశుధ్య కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులనందరినీ వెంటనే రెగ్యులర్ చేసి వారి జీవితంలో వెలుగు నింపాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సెక్రెటరీ శివలింగ కృష్ణ ఏఐటీయూసీ నాయకులు మెట్టు శ్రీను ,కొండ కిందికి పోచయ్య,స్టూడెంట్ ఆర్గనైజేషన్ నాయకులు మల్క గల్లి యశ్వంత్ హాస్పిటల్ వైద్య సిబ్బంది నర్సింగ్ సూపరింటెన్డెంట్స్ సువర్ణ ,స్వరూప రాణి తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్(%×చీఖజ%) గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్. సురేందర్ ఆరోగ్య మిత్ర ,ఎల్ /టి రాము, తిరుపతిరెడ్డి, సమీర్. మరియువైద్య సిబ్బంది శానిటేషన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు . ఈ సందర్భంగా స్వీట్స్ పంచుకొని ఆనందాన్ని పంచుకొని మే డే వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, ఏఐటియుసి జిందాబాద్ నినాదాలతో హాస్పిటల్ మార్మోగింది.

## బీఆర్ఎస్ కార్యకర్త కుమారుడి వివాహానికి హాజరైన కేసీఆర్ దంపతులు



తొలిఅడుగు, గజ్వేల్, మే 01 : బీఆర్ఎస్ కార్యకర్త, ఎర్రవెల్లి మాజీ ఎంపీటీసీ పెద్దోళ్ల భాగ్యమ్మ వెంకటయ్య యాదవ్‌ల కుమారుడు విష్ణువర్ధన్ వివాహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, శోభమ్మ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వదూవరులను ఆశీర్వదించారు.

# మే డే స్ఫూర్తితో సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలి

**- కార్మికులను బానిసలుగా మార్చే కోడులను రద్దు చేయాలి**




తొలిఅడుగు, గజ్వేల్, మే 01 : సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ మే డే సందర్భంగా నియోజకవర్గంలో ఘనంగా సిఐటియు జెండా ఆవిష్కరణలు, పట్టణంలో ర్యాలీ అంతర్జాతీయ దీక్ష దినం మేడే ను స్ఫూర్తిగా తీసుకొని మే 20న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ గారు పిలుపునిచ్చారు. 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గజ్వేల్ పట్టణంలో మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జెండాను ఆవిష్కరించి అనంతరం సభలో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దుచేసి బానిసలుగా మార్చే విధంగా కోడులు రూపొందించడం జరిగిందని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు వంద సంవత్సరాలు పాటు కొట్లాడి ఎనిమిది గంటల పని విధానం సాధించుకుంటే మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని చట్టాలు తయారు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు తక్కువ ధరలకు అమ్మే వేయడం జరుగుతుందని, కార్పొరేట్ లాభాల కోసం కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ప్రజల మధ్యన కులం పేరుతో మతం పేరుతో ఐక్యతను విచ్చినం చేసి మభ్య పెట్టడం జరుగుతుందని అన్నారు. నిత్యవసర సరుకులు ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కనీస వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వద్దకు దర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య,బండ్ల స్వామి, రంగారెడ్డి,వేణుగోపాల్, చెంద్రశేఖర్ రెడ్డి, రాజు, కుమార్, ప్రవీణ్, స్వామి, ఎల్లయ్య, గౌస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా డివైస్ ఓ వారి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది



తొలిఅడుగు, జనగామ, మే 01 : జనగామ జిల్లా డివైస్ ఓ వారి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది. మే ఫస్ట్ నుండి జూన్ 6 తారీకు వరకు ఈ కోచింగ్ సెంటర్ నడుస్తుంది ఈరోజు మల్కాపూర్ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ప్రారంభించాము దీనికి కోచింగ్ ఇస్తున్నవారు కొయ్యడ రవి కరాటే కోచ్ జనగామ జిల్లా సెక్రెటరీ కోచింగ్ ఇస్తున్నాడు పిల్లలు పెద్దలు ఈ సమ్మర్ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు మీ ఆరోగ్యమే మా మహాభాగ్యం ఇట్లు కొయ్యడ రవి కరాటే కోచ్, తదితరులు ఉన్నారు.

## కుల గణన విషయంలో కేంద్రం నిర్ణయం పై స్పందించిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్



తొలిఅడుగు ప్రతినిధి -హుజురాబాద్ జనాభా లెక్కలతో పాటే కుల గణన చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు .కుల గణన నిర్ణయం విషయంలో....దేశ వ్యాప్తంగా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేసి...సామాజిక న్యాయం జరగాలంటే....కుల గణన దేశ వ్యాప్తంగా చేయాలని రాహుల్ గాంధీ గుర్తించారు. చెప్పడమే కాకుండా...కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో కుల గణన చేసి, చట్టం చేసి కేంద్రానికి పంపించారు. తన చిత్త శుద్ధి నిరూపించుకున్నారు. ఇవాళ రాహుల్ గాంధీ సూచనలతో...దేశంలోనే తొలిసారి కులగణన చేయించిన తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నిర్ణయం దేశానికి ఆదర్శంగా నిలిచింది. కుల గణనపై కేంద్రం నిర్ణయం తీసుకునేలా దేశ వ్యాప్తంగా చర్చ జరిగేలా, చేసిన రాహుల్ గాంధీ గారికి, దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, మొదటగా కుల గణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ కులగలన రాహుల్ గాంధీ విజయం

తొలి అడుగు, చిన్నకోడూరు, మే 01 :కేంద్ర క్యాబినెట్ జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఇది ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గారి విజయం అని వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు అన్నారు. చిన్న కోడూరు మండల కేంద్రంలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో దేశ వ్యాప్తంగా కులగనన చేపట్టాలని డిమాండ్ చేయడం తెలంగాణలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అడుగడుగునా ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఆశయాలను సాధించాలన్న కృతనిశ్చయంతో, రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కులగనన చేపట్టి క్యాబినెట్ ఆమోదం తెలిపి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిణీ విషయం తెలిసిందే. దేశంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం చేయడం ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ



అంకార్ మధు

కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి వాసరి మల్లేష్, మండల సీనియర్ నాయకులు పల్లె రాజు, సేవాదళ్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు మిట్టపల్లి మహేష్, సేవాదళ్ మండల ఉపాధ్యక్షులు బాబు, కట్కూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెలువడిన 10 వ తరగతి ఫలితాల్లో జమ్మికుంట వోక్సపోప్ విద్యార్థుల ప్రభంజనం

తొలిఅడుగు, హుజురాబాద్, మే 01 : నేడు వెలువడిన 10 వ తరగతి ఫలితాల్లో జమ్మికుంట వోక్సపోప్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. మరియు 10వ తరగతి ఫలితాల్లో 100% ఉతీర్ణతతో చరిత్రను తిరగరాశారు. ఈ కార్యక్రమంలో వోక్సపోప్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ఘనంగా సన్మానించారు హర్షం వ్యక్తం చేసారు మొగ్గలా నీకిలేంద్ర చారి - 566/600 , బోడ శ్రీచందన - 561/600 , వొద్యారపు ఆదిత్య -560/600 తో 100% ఉతీర్ణతను సాధించారు ఈ కార్యక్రమంలో వోక్సపోప్ పాఠశాల యాజమాన్యం సామల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇంత గొప్పగా 100% ఉతీర్ణతతో పాస్ైన విద్యార్థులకు శు భాకాంక్షలు తెల్పుతూ మంచి క్రమశిక్షణ , ప్రతిభ వందులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఇంత మంచి ఫలితాలు వచ్చాయని హర్షం వ్యక్తం చేసారు , ఈ క్రమంలో అనుగు రమణ రెడ్డి , సామల వెంకటట్ రెడ్డి అధ్యాపకులు , విద్యార్థినీ విద్యార్థులు , తల్లితండ్రులు పాల్గొన్నారు .









# ఆర్టీసీ బస్సు ఏర్పాటు



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి, మే 01 : పెగడపెల్లి మండలంలోనీ నంచర్ల నుండి దికొండ వరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును బుధవారం రోజున విప్ లక్ష్మణ్ కుమార్ గారు జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల నాయకులు,అధికారులతో స్వయంగా బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా అందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. గురువారం నంచర్ల నుండి దికొండ వరకు నడపనున్న నూతనంగా ఆర్టీసీ బస్సును ప్రారంభించేందుకు చాలా సంతోషంగా ఉందని, గత ప్రభుత్వంలో ఉన్న పాలకులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ఇట్టి సమస్య గురించి కనీసం పట్టించుకోలేదని ఇక్కడి గ్రామస్థులు చెప్పడం అరుగుతుందని,బస్సు కావాలని నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే జిల్లా సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ డీఎం, ఆర్ఎంతో మాట్లాడి బస్సును ప్రారంభించడం జరిగిందని, గ్రామస్తులు అందరూ ఈ బస్సును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ,కళాశాల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభని వెలికితీస్తా ..

**– ఇంపాక్ట్ ట్రైనర్ సతీష్ వైద్య**



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి:– మే 01 : ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టర్ ఆదినారాయణ రెడ్డి (ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షులు ) మైండ్ సెట్ ఎక్స్ పార్ట్ ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 187 బ్యాచ్ లో విజయవంతంగా ట్రైనింగ్ ముగించుకొని అటెండెన్స్ , అసైన్మెంట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సతీష్ వైద్య ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ వైద్య మాట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం జరిగిందని అలాగే తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలో , కళాశాలలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేటట్లు వారు మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు అలాగే వారికి కావలసిన స్కిల్స్ నేర్పిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధించాలని అనుకుంటున్నారో దానిపై చక్కటి అవగాహన కల్పించి వారిని ఉత్తమ విద్యార్థిని విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా తన వంతు కృషి చేస్తానని సతీష్ వైద్య తెలిపారు. ఈ విజయానికి సహకారం అందించినటువంటి ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను, అది గురు టీం ఆది నారాయణరెడ్డి , రాజేశ్వరి వడ్లమని నేషనల్ ట్రెజరర్, చక్రి ప్రో రీజినల్ ప్రెసిడెంట్, కోఆర్డినేటర్స్ భవాని , మెంటర్స్ బాలమణి , జయమ్మ అలాగే నాకు ఇంపాక్ట్ ట్రైనింగ్ లో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# అహ్మదిపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



తొలిఅడుగు, గజ్వేల్, మే 01 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు సంఘం ఏర్పాటు చేసిన జెండాను అధ్యక్షులు ఆకుల నందం మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదా శ్రీనివాస్ మాట్లాడుతూ ... భవన నిర్మాణ కార్మికులు సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ప్రపంచంలో కార్మికులు వెట్టి చాకిరి విముక్తి చెందాలని 1886లో షికాగోలోని నగరంలో జరిగినటువంటి పోరాట ఫలితంగా ఈ జెండాను ప్రపంచవ్యాప్తంగా కార్మికులు అందరూ తమ హక్కుల దినంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. అంతేకంటే ముందు షికాగోలోని కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ వెట్టి చాకిరి దుస్థితి కార్మికులు సంఘం ఏర్పడిందని దాని విముక్తి పొందడానికి జరిగినటువంటి పోరాటంలో అమరవీలైన ఆమరల స్ఫూర్తిగా ఈ ప్రపంచ వ్యాప్తంగా వేడుకలు సంబరాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడున్న దేశ రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్మికుల వారి సంక్షేమాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని గతంలో కూడా సంక్షేమలు వచ్చినప్పటికీ ఇది కార్మికుల చేరడం వలన విఫలం అయిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో అధ్యక్షులు ఆకులనందం, ఉపాధ్యక్షులు ఎర్ర భూపతి, క్యాషియర్ ఆకుల మల్లేశం, సలహాదారులు బిఆర్ నరేష్, బోయిని కార్యదర్శి తలారి నర్సింలు, భవన కార్మికులు యువకులు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణా గా నిలుస్తున్న గజ్వేల్ షీటీమ్ బృందం

**– సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. – అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు**




తొలిఅడుగు, గజ్వేల్, మే 01 : ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని వంటిమామిడి గ్రామంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన ములుగు ఏఎస్ఐ నాగేశ్వరరావు, గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మహేష్, తదితరులు ఉన్నారు.

# త్వరలోనే... గజ్వేల్ కు మంత్రి "తుమ్మల" రాక

.తొలిఅడుగు, గజ్వేల్, మే 01 : రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరలోనే గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం కొండపాక, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్లతో కలిసి మంత్రిని గజ్వేల్ నియోజకవర్గ పర్యటనకు ఆహ్వానించారు. దీంతో స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 10వ తేదీలోపు గజ్వేల్ పర్యటనకు రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మార్కెట్ కమిటీల సన్మాన కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి చెప్పారు. మొదటగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త లు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించగా, నాయకులు సాజిద్ బేగ్, రాజేశ్వర్ గుప్త, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి



తొలిఅడుగు, గజ్వేల్, మే 01 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి స్వగృహంలో వారిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు , వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళినీ మర్యాద పూర్వకంగా కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామి లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గా విధులు నిర్వహించిన రాజమౌళి అభిందనీయుడు అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించిన ఆర్యవైశ్య నాయకుడు రాజమౌళి నాచారం దేవస్థానం వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం, గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతూ మంచి పేరు తెచ్చుకున్న రాజమౌళి పలువురికి ఆదర్శం అని అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



తొలిఅడుగు, గజ్వేల్, మే 01 : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో గురువారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన షేకు సాదుల్లా కు 24000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ వారితోపాటు నర్సింలు, బాలయ్య,మల్లేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

మేధో సంపత్తితోనే ఆర్థిక ప్రగతి

మేధో సంపత్తి హక్కులు (ఐపిఆర్) అనేది ఆవిష్కరణలు, సాహిత్యం, కళాత్మక రచనలు, వాణిజ్యంలో ఉపయోగించే చిహ్నాలు వంటి సృష్టిని రక్షించే చట్టపరమైన హక్కులు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవిష్కరణ- ఆధారిత వృద్ధివైపు మారుతున్నందున మేధో సంపత్తి హక్కులు గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన దృష్టిని ఆకర్షించాయి. ఈ హక్కులు ఆవిష్కర్తలు తమ పనిని ఎలా ఉపయోగించాలో నియంత్రించడానికి ప్రయోజనం పొందడానికి సహాయం చేస్తాయి. ఈ హక్కుల ప్రధాన రకాల్లో పేటెంట్లు, కాపీరైట్‌లు, ట్రేడ్‌మార్క్‌లు, వాణిజ్య రహస్యాలు, పారిశ్రామిక డిజైన్‌లు, భౌగోళిక సూచనలు ఉన్నాయి. ఈ హక్కులు సృష్టికర్తలకు ఒక నిర్దిష్ట కాలానికి వారి సృష్టిపై ప్రత్యేక నియంత్రణను ఇస్తాయి. ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవాన్ని ఏటా ఏప్రిల్ 26న 'పేటెంట్లు, కాపీరైట్, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్‌లు రోజువారీ జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. 2000లో ప్రపంచ మేధో సంపత్తి సంస్థ (డబ్లుఐపిఒ) ఏప్రిల్ 26ని ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవంగా ఎంపిక చేసింది. ఈ 2025 సంవత్సర వేడుక మేధో సంపత్తి, సంగీతంపై దృష్టిపెడుతుంది. సంగీత పరిశ్రమలో హక్కులు, ఆవిష్కరణ విధానాలు సృష్టికర్తలు, వ్యవస్థాపకులు సంగీత పరిశ్రమకు తాజా ఆలోచనలను తీసుకురావడానికి, పాటల రచయితలు, స్వరకర్తలు, ప్రదర్శకుల పనిని రక్షించడానికి ఎలా శక్తినిస్తాయో అన్వేషించడం లక్ష్యంగా ఉన్నాయి. మేధో సంపత్తి వ్యక్తులు, వ్యాపారాలు సమాజానికి చట్టపరమైన రక్షణ, పోటీప్రయోజనం, ఆదాయ అవకాశాలు, పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణ, సృజనాత్మకతను ప్రోత్సహించడం, ఆర్థిక వృద్ధి, ప్రపంచ గుర్తింపు, విస్తరణ, వ్యక్తిగత గుర్తింపు మొదలైన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అంతర్జాతీయ మేధో సంపత్తి సూచికలో, యునైటెడ్ స్టేట్స్ 95.48% స్కోరుతో సూచికలో ముందుంది, తరువాత యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు వాటి ఆర్థిక, విద్య, సాంకేతిక ప్రయోజనాలతో ముడిపడి ఉన్న కొన్ని ముఖ్యకారణాల వల్ల ఎక్కువ మేధో సంపత్తి హక్కులను పొందడంలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వారి సంపత్తి హక్కుల (ఐపి) ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రపంచ మేధో సంపత్తి హక్కుల సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ వాణిజ్య మేధోసంపత్తి హక్కులు (టిఆర్ఐపిఎస్) ఒప్పందం ద్వారా ప్రపంచ మేధో సంపత్తి నియమాలపై విధాన ప్రభావంతోపాటు బలమైన పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డి) పెట్టుబడి, అధునాతన విద్య, ఆవిష్కరణ వ్యవస్థలు, బలమైన చట్టపరమైన %ఒ% మేధోసంపత్తి మౌలిక సదుపాయాలు, జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థ, వనరులు ప్రపంచ వ్యాపార వ్యూహం ఉన్నాయి. భారతదేశం పనితీరును చూసినప్పుడు, భారతదేశం 38.64% స్కోరుతో 42వ స్థానంలో స్థిరంగా ఉంది. ఇది స్థిరమైన మేధో సంపత్తి చట్రాన్ని సూచిస్తుంది. 64,480 దరఖాస్తులతో భారతదేశం పేటెంట్ దాఖలులో ప్రపంచవ్యాప్తంగా 6వ స్థానంలో ఉంది. ట్రేడ్‌మార్క్ దాఖలులో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 4వ స్థానంలో ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే 6.1% పెరుగుదల. ఇది భారతదేశం బ్రాండ్‌పై పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో, భారత పేటెంట్ కార్యాలయం 1 లక్షకు పైగా పేటెంట్లను మంజూరు చేసింది. ఇది మునుపటి సంవత్సరం కంటే గణనీయమైన పెరుగుదల. ఇప్పటికీ భారతదేశంలో మేధో సంపత్తి హక్కులు చారిత్రాత్మకంగా ఆర్థిక, చట్టపరమైన, విద్య, సాంస్కృతిక కారణాల వల్ల అభివృద్ధి చెందిన దేశాల కంటే వెనుకబడి ఉన్నాయి. భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిలో సాపేక్షంగా తక్కువ శాతాన్ని పరిశోధన, అభివృద్ధిలో 0.7% పెట్టుబడిపెడుతుంది. ఇది అభివృద్ధి చెందిన దేశాలలో దాదాపు 2-3%. భారతదేశంలో అగ్రశ్రేణి సంస్థలు (ఐఐటిలు, ఐఐఎస్‌సి వంటివి) ఉన్నప్పటికీ, ఆవిష్కరణ మేధోసంపత్తి హక్కుల అవగాహన కోసం మొత్తం పర్యావరణ వ్యవస్థ అసమానంగా ఉంది. భారతదేశంలో మేధో సంపత్తి హక్కుల దాఖలు అమలు ప్రక్రియ సంక్లిష్టంగా, తక్కువ వనరులతో కూడుకున్నది. పేటెంట్ ఆమోదాల కోసం ఎక్కువసేపు వేచిఉండటం బలహీనమైన అమలు మేధో సంపత్తి హక్కుల దాఖలు చేయడానికి ప్రేరణను తగ్గిస్తుంది. మేధో సంపత్తి హక్కుల నమోదు ముఖ్యంగా పేటెంట్లు అంతర్జాతీయ దాఖలు ఖరీదైనది. విద్యార్థులు, నిపుణులలో కూడా మేధో సంపత్తి హక్కుల విలువ గురించి అవగాహన లేకపోవడం ఒక లోపమే. భారతదేశ ఆర్థిక వ్యవస్థ హైటెక్ ఉత్పత్తి ఆవిష్కరణల కంటే సేవల ద్వారా (ఐటి, అవుట్‌సోర్సింగ్ కన్సల్టింగ్ వంటివి) ఎక్కువగా నడపబడుతోంది. భారతదేశం దాని మేధో సంపత్తి విధానాలపై అంతర్జాతీయంగా, ముఖ్యంగా అమెరికా వంటి దేశాల నుండి విమర్శలను ఎదుర్కొంది. దేశంలో మేధోసంపత్తి పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, భారత ప్రభుత్వం 2016లో అన్ని మేధో సంపత్తి హక్కులలను ఒకే దార్శనిక పత్రంలోకి చేర్చి, మేధోసంపత్తి హక్కుల చట్టాల అమలు, పర్యవేక్షణ సమీక్ష కోసం ఒక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. స్టార్టప్‌లు తమ పేటెంట్, డిజైన్ లేదా ట్రేడ్‌మార్క్ అప్లికేషన్‌లను దాఖలు చేయడానికి, ప్రాసెస్ చేయడానికి 2016లో స్టార్టప్‌ల మేధో సంపత్తి రక్షణ పథకం (ఎస్ఐపిపి) వంటి కొన్ని కీలక చర్యలు ప్రారంభించబడ్డాయి. నేషనల్ లా యూనివర్సిటీలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు సహా 38 విశ్వవిద్యాలయాలలో మేధో సంపత్తి హక్కుల అధ్యయనం, విద్య, పరిశోధన, అవగాహనను ప్రోత్సహించడానికి డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) ఉన్నత విద్యా సంస్థలలో ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్‌లను నియమించింది. మేధోసంపత్తి హక్కుల రిజిస్ట్రేషన్/గ్రాంట్ ప్రక్రియలపై వినియోగదారులకు తక్షణ మద్దతు మార్గదర్శకత్వం అందించడానికి మేధోసంపత్తి హక్కుల సారథి చాట్‌బాట్ రూపొందించబడింది. భారతదేశంలో ప్రభావవంతమైన మేధో సంపత్తి హక్కుల అమలును గుర్తించడానికి ప్రోత్సహించడానికి 13 విభాగాలలో జాతీయ మేధో సంపత్తి అవార్డులను ఏటా ప్రదానం చేస్తారు. పేటెంట్ సముపార్జనను సులభతరం చేయడానికి పేటెంట్స్ (సవరణ) నియమాలు, 2024 ను నోటిఫై చేశారు. మేధో సంపత్తి హక్కుల పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి, స్టార్టప్‌లు తమ ఐపీని రక్షించుకోవడానికి ప్రోత్సహించడానికి ఫీజు రాయితీలు ఇవ్వబడ్డాయి. స్టార్టప్‌లు, చిన్న సంస్థలకు పేటెంట్లలో 80% వరకు, ట్రేడ్‌మార్క్‌లలో 50%, డిజైన్లలో 75% వరకు ఫీజు రాయితీ ఇవ్వబడుతోంది. మేధో సంపత్తి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి, దీర్ఘకాలిక వ్యూహంతో మరిన్ని మేధో సంపత్తి హక్కులని సాధించాలి.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రభంజనం.





తొలిఅడుగు, హుజురాబాద్, మే 01 : జమ్మికుంట పట్టణం, కరీంనగర్ జిల్లా, మే1: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థులు 100% రిజల్ట్ తో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది. సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు 560/600 మార్కులతో గంగారపు జెస్సికా ప్రథమ స్థానం సాధించడం జరిగిందని,552/600 నాగల వైష్ణవి ద్వితీయ,540/600 దొడ్డే దేవిక తృతీయ స్థానాలతో వారి ప్రతిభ కనబరచడం జరిగింది, ఇలా535/600 జంగిలి నవ్య శ్రీ, 534/600 అప్పల విష్ణువర్ధన్, 530/600 రాపెల్లి హిమాని, 529/600 మార్క అనన్య, 525/600 మూదం ఇందు, 516/600 డొంకటి వైష్ణవి, 509/600 బండి స్నేహ, 507/600 దొడ్డే క్షేత్ర, 506/600 ఉప్పు సౌమ్య, 501/600 బొనగాని రామ్ చరణ్, 500/600 మైసా స్నిగ్ధ ఇలా ఎన్నో ర్యాంకులతో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, 100% ఉత్తీర్ణతతో ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వై సునీల్ కుమార్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణతో ముందు ఉండడం చాలా ఆనందంగా ఉందని స్కూల్ ఉపాధ్యాయ బృందం సమిష్టితో ఒక క్రమబద్ధమైనటువంటి ప్రణాళికతో ఉదయము, సాయంత్రము స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు పాఠంశాలు బోధించడం జరిగిందని అలాగే విద్యార్థులందరూ కూడా చాలా చక్కగా విద్యను అభ్యసించి ఈ విజయాన్ని సాధించడం జరిగిందని వారన్నారు, స్కూల్ నుండి ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానం పొందినటువంటి విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించడం జరిగింది, సెయింట్ జోసెఫ్ స్కూల్ 100% ఉత్తీర్ణత సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు, ప్రథమ స్థానం 560 మార్కులు సాధించిన జి జెస్సిక, ద్వితీయ స్థానం 552 మార్కులు సాధించిన ఎన్ వైష్ణవి, తృతీయ స్థానం 540 మార్కులు డి దేవిక సాధించిన వీరందరినీ కరస్పాండెంట్ వై సునీల్ కుమార్, ప్రిన్సిపల్ వేణుగోపాల శర్మ, ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ వై సునీల్ కుమార్ ,ప్రిన్సిపల్ జె వేణుగోపాల శర్మ ,స్కూల్ ఇన్చార్జి బుడిడ జాన్, ఉపాధ్యాయులు పీ సంపత్, మహమ్మద్ కరీం, జి గణపతి రెడ్డి, డి రాధిక ,శివకుమార్, డి శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ కి బీజేపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు..

- బీసీ గణనకు మోదీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..
- బీసీ సేన ఆనందం వ్యక్తం..



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : బీసీ సేన ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీల గణనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని హర్షిస్తూ బీసీ సేన నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఇది బీసీ జనాభాకు న్యాయం కలగజేసే దిశగా తీసుకున్న చారిత్రక నిర్ణయంగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆదరణీయ బీసీ సేన నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులు మరియు ప్రజాస్వామ్యానికి నమ్మకమైన ప్రజానేతలు అందరికీ హృదయపూర్వక అభివాదాలు. నేడు మనం ఇక్కడ ఒక చారిత్రక నిర్ణయాన్ని స్వాగతించేందుకు, ఆనందాన్ని పంచుకోవడానికి కూడగొచ్చాం. బీసీ జనాభా గణనకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం, నేడు దేశంలో సామాజిక న్యాయానికి దిక్సూచి అవుతుంది. ఇది కేవలం గణన కాదు ఇది బీసీల హక్కుల పునాదిగా నిలుస్తుంది.. దశాబ్దాలుగా బీసీలు వివిధ రంగాలలో వెనుకబడిన వర్గంగా ఉండిపోయారు. రాజకీయాల్లో ప్రభుత్వంలో, ఉద్యోగాల్లో, విద్యలో %-% అన్ని చోట్లా తగిన ప్రాతినిధ్యం లేకుండా బీసీ సామాజిక సమూహం నిలబడింది. కానీ మోదీ ప్రభుత్వం, ఈ న్యాయ పోరాటాన్ని గుర్తించి, దేశం మొత్తానికి ఒక మోడల్ గా బీసీ గణనకు ముందడుగు వేసింది. మేము బీసీ సేన తరపున ఈ నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం. మోదీ నాయకత్వం లో దేశంలో ఎలాంటి వర్గం అన్యాయానికి గురికాకుండా, ప్రతి వర్గానికీ సమానావకాశాలు కల్పించబడతాయని మరోసారి నిరూపితమైంది.. ఇప్పుడు మన బాధ్యత పెరిగింది. ఈ గణనపై పూర్తి అవగాహన కల్పించడం, గ్రామాలనుంచి పట్టణాల వరకూ బీసీ సమాజాన్ని చైతన్యవంతం చేయడం మన బాధ్యత. మన కులగణన ఫలితాలు ప్రభుత్వానికి తగిన విధంగా చేరేలా, మన గొంతు రాష్ట్రం నుంచే కాదు దేశం మొత్తం విన్నట్లుగా చేసేలా మనం పనిచేయాలి. ఈ సందర్భంగా షాద్ నగర్ లోని బీసీ సేన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు చేస్తున్న పోరాటం వల్లే మన కర్తవ్యానికి అర్థం, మన లక్ష్యానికి దిశ లభిస్తోంది. ప్రధాన కార్యదర్శి సుధాకర్, యువత అధ్యక్షులు శివ ముదిరాజ్, నియోజకవర్గ అధ్యక్షులు కత్తి శేఖరప్ప, ప్రధాన కార్యదర్శి భూషం నరేష్, కోశాధికారి చందు, సామాజిక ఉద్యమ కారులు అంజక్క, పరుఖ్‌నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, మహిళా అధ్యక్షులు జలజ, టౌన్ అధ్యక్షులు తంగడి పల్లి శంకర్, మహిళా అధ్యక్షులు భాగ్యలక్ష్మి, చౌదరి గూడ మండల మహిళా అధ్యక్షులు జయమ్మ, నాయకులు కురుమయ్య, నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింహులు, టౌన్ మహిళా ఉపాధ్యక్షులు బాలమణి తదితరులు పాల్గొన్నారు. మోడీ కి బీజేపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు..

## దిగొస్తున్న బంగారం ధర



హైదరాబాద్, తొలి అడుగు : నిన్నమొన్నటిదాకా ఆకాశమే హద్దుగా పరుగులు పెట్టిన బంగారం ధరలు.. ఇప్పుడు అంతే వేగంగా దిగొస్తున్నాయి. గురువారం ఒక్కరోజే హైదరాబాద్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల రేటు రూ.2,180 తగ్గి రూ.95,730 వద్ద స్థిరపడింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) తులం విలువ కూడా రూ.2,000 పడిపోయి రూ.87,750 వద్ద నిలిచింది. నిజానికి గత వారం రోజులుగా గోల్డ్ రేట్లు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. అంతకుముందు తులం రేటు తొలిసారి లక్ష రూపాయల మార్కును దాటిపోయిన విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలు, వివిధ కారణాలతో పతనమైన స్టాక్ మార్కెట్ల వల్ల దేశీయ మార్కెట్‌లో పుత్తడి ధరలు వరుసగా పెరుగుతూపోయాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వస్తున్న బలహీన సంకేతాల నడుమ ధరలు దిగువముఖం పడుతున్నాయి.

## రెయిన్ బో పెయింటర్స్ ఆధ్వర్యంలో మేడే కార్మిక దినోత్సవ వేడుకలు



తొలిఅడుగు ప్రతినిధి: ప్రత్యేక కథనం హుజురాబాద్ నియోజకవర్గం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో మే డే సందర్భంగా రియిన్బో పెయింటర్ , సీఐటీయూ ఆధ్వర్యంలో అకినపల్లి ఆకాష్ జెండా ఎగిరేసి శుభాకాంక్షలు తెలపగలరు జరిగింది ప్రపంచ కార్మికులరా ఏకం కాండీ అనే నినాదంతో నిత్యం ఒక శ్రామికులుగా కష్టపడుతున్నా ప్రపంచ కార్మికులకు పాదాభివందనం కార్మికులు లేనిదే కట్టడాలు లేవు కార్మికులు లేనిదే అభివృద్ధి లేదు ఇలా ఎన్నో ఎన్నోన్నో అందుకే ప్రతి కార్మికుని కష్టానికి మే డే అనేది ఒక పండగ లాంటిది కావున ప్రతి శ్రేమ జీవికి మరోసారి మే డే శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో అకినపల్లి ఆకాష్ , కళ్ళేపెల్లి రమేష్ ,అకినపల్లి రఘు , కొంకటి రమేష్. కనుకం రాజేందర్ . పుల్ల కళదర్. తది తరులు పాలుగోన్నారు.

## ఎర్త్ ఫౌండేషన్ జనగామ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బీసీ కమిషన్ సభ్యురాలు ఓయూ జే ఏ సి బాల లక్ష్మీ






తొలిఅడుగు, జనగామ, మే 01 : జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక ప్రెస్టన్ గ్రౌండ్ లో ఎర్త్ ఫౌండేషన్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ సభ్యురాలు ఓయూ జే ఏ సి బాల లక్ష్మీ పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం విశిష్ట అతిధులుగా ప్రజా వైద్యులు డా రాజమౌళి, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భనుక శివరాజ్ యాదవ్, జనగామ ఆర్ టి ఏ మెంబర్ చిలివేరు అభి గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లాలో 10 గ్రామాలు దత్తత తీసుకొనుట ప్రక్రియలో భాగంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, దేశాభివృద్ధి జరగాలంటే వ్యక్తి అభివృద్ధి జనగాలని నమ్ముతూ విలువలు, నైపుణ్యం జల యువతను, విద్యార్థులను ఎర్త్ ఫౌండేషన్ తయారు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేయడానికి ఎర్త్ ఫౌండేషన్ కార్యక్రమాలు ఈరోజు ప్రారంభించడం జనగామ ప్రజలకు ఒక అదృష్టమని, రాబోయే రోజుల్లో తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ ముద్రబోయిన రాజు , సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, వి ఎస్ ఎఫ్ అధ్యక్షుడు నల్ల రాహుల్, సామాజిక వేత్త ప్రెస్టన్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్, ఉద్యమకారుడు యాసరపు కర్ణాకర్, ప్రపంచ రికార్డు హెూల్డర్ మహ్మద్ అబ్బాస్, రుద్ర, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి లో పుట్టిన ఆణిముత్యం అంతడుపుల రఘు



తొలిఅడుగు ప్రతినిధి: ప్రత్యేక కథనం హుజురాబాద్ నియోజకవర్గం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూరు గ్రామానికి చెందిన వంతడుపుల రాజయ్య పోచమ్మ దంపతుల పుత్రుడు వంతడుపుల రఘు, సెప్టెంబర్ 16వ తేదీ 1986న నిరుపేద కుటుంబంలో జన్మించాడు, తండ్రి భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ, తల్లి కూలి పని చేస్తూ రఘును చదివించినారు. వారి కష్టాన్ని చూసి రఘు రుక్మాపూర్ గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష రాసి సీటు పొందడం జరిగింది.అదే గురుకులంలో ఫిజికల్ డైరెక్టర్గా పనిచేస్తున్న ఎం.ఆర్. ఖాన్ గారు రఘు యొక్క ప్రతిభను గుర్తించి హ్యామర్ త్రో విభాగంలో శిక్షణ ఇవ్వడం జరిగింది, విద్యార్థి దశలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పోటీలలో పాల్గొని అవార్డులు రివార్డులు,మెడల్స్ ఎన్నో గెలుపొందడం జరిగింది, 2006వ సంవత్సరం మహారాష్ట్రలోని పూణే నగరంలో జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనడానికి వెళ్లిన రఘుకు దురదృష్టవశాత్తు పంజాబ్ రాష్ట్రానికి చెందిన క్రీడాకారుడు హ్యామర్ త్రో చేతిలో నుండి జారి రఘుకు వచ్చి తగలగా చేయి మరియు కాలు విరిగి మూడు నెలలు మంచానికే పరిమితమైనాడు, ఆ విధంగా ఇంటర్ పరీక్షలు రాయలేక ఫెయిల్ అయి, ఎంబిబిఎస్ చేసి వైద్య వృత్తిని చేపట్టాలనే తన కోరిక నెరవేరలేక ఇంట్లో ఖాళీగా ఉండలేక తీవ్ర మానసిక వేదనకు గురైనాడు, తన జీవితం ఇంతటితో అయిపోయింది అనే బాధతో కృంగిపోయాడు, కానీ అతని యొక్క తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి తను ఏదో ఒక పనిచేసి తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని కృత నిశ్చయంతో, జయ భారతి విద్యాసంస్థలు, జమ్మికుంట నందు ప్రైవేటు పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా చేరినాడు, ప్రైవేట్ ఉద్యోగం చేస్తూనే యాజమాన్యం వారి సహకారంతో టిటిసి, డిగ్రీ మరియు బిఈడి పూర్తి చేసి 2012 డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికైనాడు, పెద్దపెల్లి జిల్లా మంథనిలో పోస్టింగ్ తీసుకొని పది సంవత్సరాలు అక్కడే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఖమ్మం పల్లి లో ఆంగ్ల బోధన చేస్తూ ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వందలాది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి ఇటీవల బదిలీలలో భూపాలపల్లి జిల్లా పంగిడిపల్లి పాఠశాలకు కేటాయించబడినాడు. చిన్ననాటి నుండి క్రీడల్లో నైపుణ్యము కలిగి క్రీడల పట్ల మక్కువతో ఉన్నా రఘు గారికి పూణేలో జరిగిన అనుకోని ప్రమాదం వల్ల తను అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని దేశానికి పథకాన్ని సాధించాలనే తన చిరకాల కోరిక నెరవేరకుండానే దురదృష్టవశాత్తు క్రీడల నుండి తప్పుకోవాల్సి వచ్చింది కానీ తనలో ఉన్న మక్కువ తీరక 20 సంవత్సరాల తర్వాత మళ్ళీ సాధన ప్రారంభించి సీనియర్ల నుండి సమాచారాన్ని, సలహాలను, సూచనలు తీసుకుంటూ మాస్టర్ క్రీడా పోటీలలో పాల్గొనడం జరిగింది. పాల్గొన్న మొదటి ప్రయత్నంలోనే మూడు విభాగాలలో బంగారు, వెండి పథకాలు సాధించి అందర్నీ ఆశ్చర్యపరిచినాడు, తర్వాత మన రాష్ట్రం నుండి జాతీయస్థాయిలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మశాల లో జరిగిన పోటీలలో పాల్గొని రాష్ట్రానికి కాంస్య పథకం తీసుకురావడమే కాకుండా సింగపూర్ దేశంలో జరిగే అంతర్జాతీయ పోటీలలో కూడా పాల్గొనబోతున్నారు. ఇంటర్ ఫెయిల్ అయిన రఘు ప్రైవేటు పాఠశాలలో కష్టపడి పనిచేస్తూ చదువుకొని కృషితో జీవితంలో ఎదిగి ఉద్యోగం సంపాదించడమే కాకుండా తన గ్రామానికి మంచి పేరు తీసుకురావడానికి క్రీడలలో కూడా రాణించడం ఆదర్శనీయం, నేటి యువతకు రఘు యొక్క జీవితం ఆదర్శప్రాయం, సాధించాలనే తపన ఉన్నవారు ఏ స్థాయిలో ఉన్న, ఎక్కడ ఉన్న,పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుంటూ ఎదగవచ్చు అని వీరి జీవితాన్ని చూసి నేర్చుకోవచ్చును. రఘు సాధించిన విజయాల పట్ల వారి యొక్క తల్లిదండ్రులు బంధువులే కాకుండా గ్రామంలో ఉన్న వారి స్నేహితులు,గ్రామ పెద్దలు, యువకులు అందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తూ, ఇటీవలే గ్రామంలో పెద్ద స్థాయిలో సన్మాన సభ ఏర్పాటు చేసి రఘును ఘనంగా సన్మానించడం జరిగింది.




## వెల్గటూర్: - వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం





తొలిఅడుగు, ధర్మపురి, మే 01 : తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా శాఖ నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం లో భాగంగా నేడు వెల్లటూరు మండల కేంద్రంలో వాలీబాల్ క్రీడలో అండర్ 14 విభాగంలో ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభమైంది. వెలగటూర్ మాజీ సర్పంచ్ మేరుగు మురళి,స్థానిక నాయకులు గుండాటీ సందీప్ రెడ్డి, బందెల ఉదయ్, మెరుగు నరేష్ గండ్ర శ్రీకాంత్ రావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కోచ్ కాంపెల్లి సతీష్ మాట్లాడుతూ.. ఈ శిబిరాన్ని 14 లోపు ఉన్న ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇట్టి కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆటలతో శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసంతో ఇతర వ్యసనాలకు దారి తీయకుండా క్రమశిక్షణలో మెరుగులు దిద్దుకోవడానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలిబాల్ క్రీడాకారులు మూగల సంతోష్, ఆకుల సుమన్, మేకల వికాస్, నక్క సురేష్,సాయి పటేల్, క్రీడాకారులు, ఆశా వర్కర్లు విజయ, శారద తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగంలో కార్మిక వర్గం సంఘటితంగా ఉండాలి..

తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ :మేడే సందర్భంగా షాద్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద అధ్యక్షుడు కుమ్మరి యాదయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐక్యమత్యంతో సంఘటితమై అన్ని వర్గాల అభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో తమ హక్కుల సాధనకై ఉద్యమిస్తున్న ఎందరో పోరాట యోధులు మనకు ఆదర్శం అన్నారు. నియోజక వర్గంలో భవన నిర్మాణ కార్మికులు వేలాది మంది అనేక రకాల పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని, వారి సంక్షేమం కోసం మనం నిరంతరం పాటు పడాలని, అందరం సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కరించుకోవచ్చాని అన్నారు.. అందరూ ప్రభుత్వ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం లో గుర్తింపు కార్డులు తీసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కుమ్మరి యాదయ్య, ఉపాధ్యక్షులు ఆగమయ్య, ప్రధాన కార్యదర్శి సి హెచ్ రామమూర్తి, సహాయ కార్యదర్శి ఎస్ వెంకట్రావు, కోశాధికారి దర్శి శివ కుమార్, సభ్యులు చటాన్పల్లి రమేష్, డంగు మల్లేష్ , మేడిగ యాదయ్య, గండ్రాతి శివయ్య తదితరులు పాల్గొన్నారు..



## హక్కుల కోసం ఐక్యంగా పోరాడిన నాడే విజయం సాధిస్తాం..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడినప్పుడే విజయాలు సాధిస్తామని హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడు పోరాటాలకు సిద్ధంగానే ఉండాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు.. మేడే సందర్భంగా పట్టణంలో సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నడికుడ ఆంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలో సెంట్రింగ్ అసోసియేషన్ కార్యాలయంలో మేడే జెండాను రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ రావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. దేశంలో ఆరు ప్రాథమిక హక్కులు ఉన్నాయనీ అవి సమానత్వ హక్కు, స్వేచ్ఛ హక్కు, దోపిడీకి వ్యతిరేకంగా హక్కు, మత స్వేచ్ఛ, సాంస్కృతిక మరియు విద్యా హక్కులు మరియు రాజ్యాంగ పరిష్కారాల హక్కులు ఉన్నాయని కార్మికులకు వివరించారు. పనిముట్లు పట్టుకొని శ్రమను చిందించిన ప్రతి వ్యక్తి కార్మికుడేనని అన్నారు. హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం సంఘటితమై పోరాటం చేసినప్పుడే విజయాలు వరిస్తాయని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితమే ఈరోజు మేడే కార్యక్రమం కార్మికులు జరుపుకుంటున్నారని అన్నారు. అసంఘటిత కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటి కొరకు అందరూ గుర్తింపు కార్డులు తీసుకోవాలని సూచించారు...

ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రంగంపల్లి ఆంజనేయులు, అధ్యక్షులు నడికుడ ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులు సబావత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి పాత్లావత్ రమేష్ నాయక్, కోశాధికారి టేకులపల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# స్వయం ఉపాధిలో యువత పాత్ర కీలకం..

**- అన్ని రకాల ఆన్లైన్ సేవలకు సంబంధించి ఎ టు జెడ్ ఆన్లైన్ సర్వీసెస్ ప్రారంభం..**
**- ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..**
**- కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, బీఆర్ఎస్ నాయకుడు సుదీర్..**
**- కార్యక్రమంలో 6 ఛానల్ అధినేత అప్సర్..**

తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : సమాజంలో యువత పాత్ర ఎంతో కీలకమైందని, రాజకీయపరంగానైనా, వ్యాపార పరంగా నైనా, సమాజ సేవ పరంగా నైనా యువత ముందుండి నడిపించాలని, స్వశక్తితో తమ కాళ్లపై తాము నిలబడి ఎందరో యువకులు వ్యాపార రంగంలో రాణిస్తున్నారని, అలాగే కలిమొద్దీన్ కూడా వ్యాపార రంగంలో అద్భుతంగా రాణించాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. స్థానిక అయ్యప్ప కాలనీలో ఏ టు జెడ్ ఆన్లైన్ మొబైల్ సర్వీసెస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని, మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ ను, బీఆర్ఎస్ యువ నాయకుడు సుదీర్ ను యజమాని కలిమొద్దీన్ సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించి పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ఎ టు జెడ్ ఆన్లైన్ సర్వీసెస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి యువత స్వశక్తితో, ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తమకున్న నైపుణ్యంతో వ్యాపార రంగంలో రాణించాలని, తద్వారా సమాజానికి మంచి సేవ చేసిన వారు అవుతారని, కుటుంబ బాధ్యతలను పంచుకున్న వారు అవుతారని, సమాజాన్ని అభివృద్ధి పరిచిన వారవుతారని, స్వశక్తితో తనకున్న నైపుణ్యంతో యువతేజం కలీమొద్దీన్ ఎ టు జెడ్ ఆన్లైన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషకరమని, వ్యాపారంలో ఉన్నతంగా రాణించాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని కలీమొద్దీన్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎ టు జెడ్ ఆన్లైన్ సెంటర్ యజమాని కలిమొద్దీన్ తమ ఆన్లైన్ సెంటర్ లో అన్ని రకాల ఆన్లైన్ అప్లికేషన్లు, అన్ని రకాల ఆన్లైన్ జాబ్ అప్లికేషన్లు, ఆధార్ సర్వీసులు, భూ భారతి సర్వీసులు, పాన్ కార్డు అప్లికేషన్లు, పాస్ పోర్ట్ సర్వీసులు, ఓటర్ ఐడి కార్డ్ అప్లికేషన్లు, ఆర్టిఏ మరియు ప్రాపర్టీ టాక్స్ చెల్లింపులు, వాహనాల ఇన్సూరెన్సులు, మున్సిపల్ ట్రేడ్ లైసెన్సులు, కార్మికుల లైసెన్సులు, నగదు లావాదేవీల చెల్లింపులు, ఎం ఎస్ ఎం ఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్లు, ప్రధానమంత్రి కిసాన్ యోజన అప్లికేషన్లు, ఇంకా అనేక రకములైన ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆన్లైన్ సెంటర్ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు.













# కుల గణన కోసం తెలంగాణ మోడల్ ఉపయోగపడుతుంది సీఎం రేవంత్ రెడ్డి..

**- మీడియా సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**





తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద నిర్వహించిన ప్రెస్ మీట్ లో దేశవ్యాప్తంగా కులగణన చేస్తామనే కేంద్ర ప్రభుత్వ ప్రకటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. జనగణనతోపాటు కులగణన చేయాలని నిర్ణయించినందుకు ధన్యావాదాలు తెలిపారు. రాష్ట్రం యూనిట్ గా కులగణన చేయాలని కోరారు. తెలంగాణలో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి చేశామని, తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. 97 శాతం కులగణన పూర్తి చేశామని, మిగిలిన 3 శాతం మందికి మరో అవకాశం కూడా ఇచ్చామని చెప్పారు.

**మాట నిలబెట్టుకున్నాం సీఎం..**

రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని తెలంగాణలో కులగణన విజయవంతం చేశామన్నారు. బీసీ రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలని తీర్మాణం చేశాం. ఢిల్లీ జంతర్ మంతర్ లో కులగణన కోసం ధర్నా చేశాం. ప్రధాని మోదీ తీసుకున్న జనగణనలతో కులగణను చేరుస్తామనే నిర్ణయాన్ని స్వాగతిస్తామన్నారు. అయితే దీనిని ఎప్పుడు మొదలు పెడుతున్నారు. ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,సీనియర్ నేత కేశవ రావు, బీసీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్ను 5% రిబేట్ లో జమ్మికుంట ప్రథమ స్థానం.. పలువురి ప్రశంసలు.. మూడు కోట్ల నిధులు మంజూరు...

తొలిఅడుగు, హుజురాబాద్, మే 01 : జమ్మికుంట : తెలంగాణ రాష్ట్రం ప్రతి సంవత్సరం మాదిరిగా ఏప్రిల్ నెలలో 5 శాతం రిబేట్ కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా 13 కార్పొరేషన్ లతో కలుపుకొని, 151 మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వయంగా కొంత మంది బిల్ కలెక్టర్ లకు, వార్డు ఆఫీసర్ లకు ఫోన్ చేసి ఆస్తి పన్ను చెల్లించడంలో మక్కువ చూపడం, మన జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని తెలుసుకొని ఆస్తి పన్ను చెల్లించడం హర్షణీయమన్నారు. తెలంగాణలో సైతం ఆస్తి పన్ను మొదటి సరిగా 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు. గతంలో ఆస్తి పన్ను వసూళ్లలో సైతం మొదటి స్థానంలో నిలవడం జరిగిందని, ఇప్పుడు 5% రిబేట్ లో ఆర్ ఐ, ఆర్ ఓ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ప్రజలకు ఆస్తి పన్ను వసూళ్లపై వ్యక్తిగతంగా కలిసి వారికి పన్నులు చెల్లించడంలో లాభాలు వారికి క్లుప్తంగా వివరించి, ఆస్తి పన్ను వసూలు చేశారని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూళ్లలో మొదటి స్థానం సాధించడం పట్ల సీ.డి.ఏం.ఎ. పలువురు ఫోన్ లో అభిందించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు గాను నేడు జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికై మూడు కోట్ల రూపాయల నిధుల ప్రొసీడింగ్ కాపీని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇంత గొప్ప స్థానాన్ని అధిరోహించడానికి సహకరించిన, మాజీ ప్రజా ప్రతినిధులకు, మీడియా మిత్రులకు, పట్టణ ప్రజలకు, వర్తక, వ్యాపారస్థులకు, మున్సిపల్ ఆర్.ఐ., ఆర్.ఓ., అధికారులకు, వార్డు ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.




# వాహన విక్రయాలు అంతంతే



న్యూఢిల్లీ, తొలిఅడుగు, : మార్కెట్ పరిస్థితులు నిరుత్సాహకరంగా ఉన్నప్పటికీ గడిచిన నెలలో వాహన విక్రయాలు ఆశించిన స్థాయిలో నమోదయ్యాయి. కార్ల తయారీలో అగ్రగామి సంస్థలు మారుతి సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా విక్రయాలు పెరగగా.. టాటా మోటర్స్, హ్యుందాయ్ సేల్స్ తగ్గుముఖం పట్టాయి. అయినప్పటికీ మహీంద్రా రెండో స్థానానికి, టాటా మోటర్స్ మూడో స్థానానికి ఎగబాకింది. కానీ, రెండో స్థానంలో కొనసాగిన హ్యుందాయ్ ఈసారి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నది. మారుతి అమ్మకాలు ఏడు శాతం అధికమయ్యాయి.

# మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేద్దాం...

**- 8గంటల పని విధానాన్ని కాపాడుకుందాం...**
**- సీపీఎం పార్టీ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్..**

తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ఫరూఖ్ నగర్ మండల పరిధిలో చింతగూడెం గ్రామంలో మేడే సందర్భంగా జెండావిష్కరణ చేసిన సీపీఎం పార్టీ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్ లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని అనేకమంది కార్మికులు రక్తం చిందించారని ఫలితంగా మరణించిన కార్మికులను స్మరిస్తూ 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశంలో అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని పరిస్థితుల కొరకు పోరాడే దినంగా మేడేను జరపాలని పిలుపునిచ్చారని ఆనాటి నుండి మేడేను కార్మిక వర్గం దీక్షా దినంగా పాటిస్తూ ఉన్నారని తెలిపారు.

నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వీటి ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని తెలిపారు. మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ మే 20న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు అదేవిధంగా గ్రామంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ శ్రేణులు పనిచేయాలని మరియు ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలను పేదలకు 75 గజాలు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి గతంలో పట్టాలు పంపిణీ చేసిందన్నారు. వాటిని స్థానిక ఎమ్మెల్యే అధికారులు సర్వే నిర్వహించి పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిలు ఆవుల వెంకటేష్, శంకరయ్య, శంకరమ్మ, శ్రీను,సరస్వతి, యాదమ్మ,బాలమ్మ,సరస్వతి, కిష్టయ్య,మహేష్,భరత్, శ్రీశైలం,తరుణ్,శ్రీకాంత్, పద్మమ్మ,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు..



## కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుంది - సీఎం రేవంత్ రెడ్డి..

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : రవీంద్ర భారతిలో నిర్వహించిన మే డే కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యనీస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'మే డే' సందర్భంగా కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కార్మికుల కోసం చేస్తున్న పనులు ముఖ్యమంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లిస్తున్నట్లు వివరించారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్మికులెవరైనా ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.




## మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ



తొలి అడుగు, చిన్నకోడూరు, మే 01 : కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం.మే డే కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనంగా నిలుస్తుంది.

**ఐక్యతకు నిదర్శనం మే డే...**

139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా వేడుకలను మండలంలోని హమాలి మౌన నిర్మాణ కార్మికులతో పాటు ఆయా సంఘాల కార్మికులు గురువారం మే డే ను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చిన్నకోడూరుతో పాటు రామంచ, చంద్లాపూర్, మాచాపూర్,కమ్మర్లపల్లి, మైలారం, మెట్ పల్లి,గంగాపూర్, విఠలాపూర్, రంగాయపల్లి, ఎల్లాయపల్లి, పెద్దకోడూరు, రాముని పట్ల గ్రామాల్లో మే డే సందర్భంగా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ లేబర్ కార్డు 60 సంవత్సరాలు కాకుండా లైఫ్ లాంగ్ కార్డు చేయాలని కోరారు. అలాగే 60 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్స్ ఇవ్వాలని కోరారు అలాగే కార్మికులకు వచ్చే బెనిఫిట్స్ కూడా గవర్నమెంట్ తొందరగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో, సిఐటి జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి, భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులు చేరుకు నారాయణ, కార్మిక నాయకుడు సుంచు రమేష్, హమాలి, భవన నిర్మాణ కార్మికులు.చిన్నకోడూరు గ్రామ అధ్యక్షులు రాగిరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలో ఘనంగా మేడే వేడుకలు









తొలిఅడుగు, హుజురాబాద్, మే 01 :మునిసిపల్ కార్మికుల ఆధ్వర్యం లో జమ్మికుంట మున్సిపాలిటీ కార్మికులు మే డే ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దొడ్డే రాజు వైస్ ప్రెసిడెంట్ కోమల్ల రవి జవాన్లు మరియు కార్మికులు నరేందర్ ,గుల్లి సమ్మయ్య తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది మరియు డీజేతో పాత మున్సిపల్ ఆఫీసు నుండి బస్టాండ్ వరకు ఆటపాటలతో ర్యాలీ తీయడం జరిగింది.

**తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ :**

139 మేడే సందర్బంగా జమ్మికుంట లోని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం ఆధ్వర్యంలో అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి హమాలీ యూనియన్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తూ ఆట పాటలతో జండాను ఆవిష్కరణ చేసారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ వైస్ చేర్మెన్ పింగిళి రమేష్ గుంటి సామ్రాజ్యం హమాలీ సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు , హమాలీ కార్మికులు , మార్కెట్ హమాలీ కార్మికులు , రైస్ మిల్ - జిన్నింగ్ %ద% ప్రెస్సింగ్ మిల్ ల హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి, అసంఘటిత కార్మిక వర్గాల వేతనాలు పెంచాలి




తొలిఅడుగు, మణుగూరు, మే 01 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ఐఎఫ్టియు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఐఎఫ్టియు ఆఫీసు మరియు సోలార్ ప్లాంట్ వద్ద 139 వ మే డే ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు. ఐ ఎఫ్ టు యు జెండాను ఐఎఫ్టియు జిల్లా నాయకుడు అరిపినేని కృష్ణ ఆవిష్కరించారు శివలింగాపురం సోలార్ ప్లాంట్ వద్ద ఐఎఫ్టియు కార్మిక సంఘ నాయకుడు చెల్లా కాంతారావు మే డే జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షులు ఏ మంగీలాల్ అధ్యక్షతన జరిగిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ ఎఫ్ టు యు జిల్లా ఉపాధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు ప్రసంగించారు ముందుగా మేడే అమరవీరులకు సంతాపాన్ని తెలియజేశారు నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కోలిండియా వేతనాలు అమలు చేయాలి, సోలార్ కాంట్రాక్ట్ కార్మికుల్ని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలి, అసంఘటితరంగా కార్మికులకు సింగరేణి బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమి స్కిల్ వర్కర్లుగా గుర్తించాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి వేతనాలు అమలు చేయాలి జాతీయ పండుగ సెలవులను కాంట్రాక్ట్ కార్మికులకు వర్తింప చేయాలి, సింగరేణిలో లాభాల బోనస్ను పర్మినెంట్ కార్మికులతో సమంగా వర్తింప చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కేస్ ఎస్పీ కార్మికులు సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు, సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు, కొరియర్ బాయ్స్ ఆటో డ్రైవర్ సంఘం నాయకులు పి వై ఎల్ సాధన పల్లి రవి, వై సంజీవరావు, పెనుగొండ నాగార్జున,వెంకటేశ్వర్లు, తుపాకీ రాములు, చంద్రం దేవేందర్ చల్ల కాంతారావు, నల్ల రమేష్, యు శివరామకృష్ణ, జి నాగేశ్వరరావు, కే గురుమూర్తి, జగదీష్ కే ఈశ్వర్ రావు, శ్రీనివాస్ కె రాజేష్ మురళి శ్రీను పి రాజయ్య డి రమేష్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు












తొలిఅడుగు, జనగాం, మే 01 : పోరాటం ద్వారానే హక్కులు కాపాడబడతాయి పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని. దేశంలోప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల రాజ్యాం కొరకు పోరాడుదాం అని కార్మిక కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దామని సిపిఎం జిల్లా కారదర్శి మోకు కనకా రెడ్డి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యటాల సోమన్న లు పిలుపునిచ్చారు

జనగామ జిల్లా కేంద్రంలో సీపీఎం సిఐటియు ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో వాడ వాడ న వివిధ రంగాల కార్మికులు ఎర్ర జెండా ఎగురవేసి ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించడం జరింగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుండి నెహ్రూ పార్క్ కొరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కామాక్షి ఫంక్షన్ హాల్ లో సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాటాల సోమన్నలు పాల్గొని మాట్లాడుతూ అమెరికా నగరం చికాగో పట్టణంలో లక్షలాదిమంది కార్మికులు 12 గంటల పని విధానం రద్దయ్యే వరకు పోరాడి వేలది మంది కార్మికులు ఆత్మబలిదానం చేసిన రోజు మే 1 మే డే దినోత్సవం అని తెలిపారు. సమస్త ప్రజలకు మేడే శుభాకాంక్షలు అన్నారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం బ్రిటిష్ కాలం నాటి కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందని అన్నారు. సిఐటియు సిపిఎం నిరంతరం కర్మిక ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహిస్తుందని భూమి బుక్తీ విముక్తికై సాగిన తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని తెలియజేశారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని విఓఎ మధ్యాహ్న భోజనం కార్మికులు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను, గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి ఉపేందర్ బిట్ల గణేష్ ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య కళ్యాణం లింగం బూడిద ప్రశాంత్ మంగ బీరయ్య బోట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ నాయకులు ఎండి దస్తగిరి రామావత్ నిత్య నాయక్ సురేష్ నాయక్ తాంద్ర ఆనందం మల్లేష్ రాజ్ రాగల అంజయ్య గుండె మల్లేష్ బూడిద అంజమ్మ ధరావత్ మహేందర్ భూనాద్రి వెంకటేష్ జయ సుధాకర్ రజిత వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.